విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

పత్రికా ప్రకటన తేది. 15.06.2017.

# తప్పి పోయిన పాపను తల్లిదండ్రుల చెంతకు చేర్చిన పోలీసు సిబ్బందికి అభినందన

ది. 14. 06. 2017న టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మిల్క్‌ప్రాజెక్ట్ సమీపంలోని ఫ్లైవోవర్ మధ్యలో సుమారు 3 సంవత్సరాలు వయస్సు కలిగిన ఒక చిన్న పాపను ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు వదిలివేసినారు. ఈ పాప తన పేరు రాధ అని మాత్రమే చెప్పగలుగుతుంది.

వివరాలలోకి వెళ్ళితే.. పాప తల్లితండ్రులు పేర్లు నరసిహారావు, దుర్గా మల్లేశ్వరి, తల్లి దుర్గా మల్లేశ్వరి ఎస్టేట్ వద్ద బైండిగ్ షాపులో పని చేస్తుంటుంది, తప్పిపోయిన పాపా లాలస (3సం॥)లు చిట్టనగర్‌లో గల శ్రీ గౌతమ్ హైస్కూల్‌లో చదువుకుంటుంది, సాయంత్రం స్కూల్ నుంచి ఇంటికి వచ్చిన లాలస ఇంటి వద్ద తల్లి లేకపోవడంతో తన తల్లి పనిచేస్తున్న బైండిగ్ షాపుకు ఒంటరిగా బయలుదేరింది, నైనవరం ఫ్లై ఓవర్‌పైకి చేరుకునే సరికి అక్కడనుండి ఎటువెళ్ళాలో తెలియక అక్కడ నిలబడి ఏడ్చు చుండగా చుట్టు ప్రక్కల వారు పోలీసు వారికి సమాచారం ఇవ్వడం జరిగింది

ఈ క్రమంలో అప్రమత్తం అయిన టూ టౌన్ పోలీసులీసువారు ఆ పాపను చిట్టనగర్, మిల్క్‌ప్రాజెక్ట్ సమీపం, ఫ్లైవోవర్ చుట్టు ప్రక్కల గల ఏరియాలలో తప్పిపోయిన పాప వివరాలను అందరికి తెలియ పరచగా, ఆ విషయం తెలుసుకున్న పాప తల్లి దండ్రులు పోలీసు స్టేషన్ కు రాగా ఆ పాప తల్లితండ్రులైన నరసిహారావు, దుర్గా మల్లేశ్వరిగా గుర్తించారు తల్లితండ్రుల చెంతకు చేర్చినారు. ఈ సందర్భంగా విజయవాడ నగర పోలీస్ కమీషనర్ గారు సిబ్బందిని అభినందించినారు.

---xx---